# బోడుప్పల్ కమీషనర్‌కు ఉత్తమ సేవా పురస్కారం

**సేవా పురస్కారం అందుకున్న కమిషనర్ ఏ శైలజ**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: బోడుప్పల్, ఆగస్టు16:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శైలజ ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికైంది. స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం నాడు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మను చౌదరి శైలజకు అవార్డును అందజేశారు. కమిషనర్ తో పాటు ఉత్తమ పారిశుధ్య సేవలకు గాను సానిటరీ ఇన్స్పెక్టర్ బి. నారాయణ రెడ్డికి, వార్డ్ స్థాయిలో సేవలకు గాను సరిత అవార్డులు అందుకున్నారు.

# రాత్రి నుండి కురుస్తున్న వానకు రహదారి దిగ్బంధం



**అక్షర వేదం/జైపూర్ మంచిర్యాల జిల్లా ఆగస్టు 16:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఉప్పరపల్లి వాగు టేకుమట్ల షెట్పల్లి గ్రామాల మధ్యలో ఉన్న వాగు రాత్రి నుండి తెల్లవారేసరికి పడిన వర్షానికి మధ్యాహ్నం సమయానికి వరద వచ్చింది. 100 మీటర్ల వెడల్పుతో 10 ఫీట్ల ఎత్తుతో పారుతున్న వాగుకు వంతెన కట్టకుండా కుందారం శెట్టిపల్లి గ్రామాల మధ్యన పెద్దగా వరద వచ్చే అవకాశం లేని, అవసరం ఏమాత్రం లేని స్థలాలలో చాలా చిన్న వాగుల మీద రెండు పెద్ద పెద్ద వంతెనలు నిర్మించారు. నీటిపారుదల శాఖ వారికి రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డిపార్ట్మెంట్ వారికి శెట్టిపల్లి - టేకుమట్ల వాగుకు ఎక్కువగా వరద వస్తుందని తెలిసిన అవసరం లేని రెండు స్థలాలలో చిన్న వాగుల మీద ప్రత్యేకంగా, అనవసరంగా పెద్ద బ్రిడ్జిలు కట్టారు. ఇకనైనా టేకుమట్ల శెట్టిపల్లి ఉన్నటువంటి ఉప్పరపల్లి వాగుకు వంతెన నిర్మించగలరు. మంచిర్యాల జిల్లా కేంద్రానికి వెళ్లవలసిన వారు శెట్టిపల్లి వెళ్లవలసిందిగా కోరుచు న్నాము. శెట్టిపల్లి మాజీ తాజా సర్పంచ్ మేడి రవి కోరారు.

# వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**అక్షర వేదం/కోరుట్ల ఆగస్ట్ 16:**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు మెట్ ప ల్లి పట్టణంలో పర్యటించిన మెట్ పల్లి పట్టణ బీఆర్ఏస్ నాయకులువర్షం కురు స్తున్న నేపథ్యంలో మెట్ పల్లి పట్టణంలో పర్యటించిన బీ ఆర్ఏస్ నాయకులు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూ డాలని కమిషనర్ని,సంబంధిత అధికారులను కోరారు. అంగడి బజార్ ప్రాంతంలో ఎలక్ట్రి సిటీ పోల్ కిందపడగా వెంటనే ఏ ఈ అమరేంధర్ కి తెలపగ వెంటనే స్పందించిన ఏ ఈ తగు చర్యలు తీ సుకోని స్థంబాన్ని ఏర్పాటు చేశా రు.ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది కాకుండా చూస్తామని బీఆర్ఏస్ నాయ కులు తెలిపారు.వర్షాలు కు రుస్తున్న నే పథ్యంలో ఏదైనా అత్య వసర పరిస్థితి ఉంటేనే బయటకు రావాలని తెలిపా రు.మెట్ పల్లి ప ట్టణ బీఆర్ఎస్ అధ్య క్షులు బోయి న్ పల్లి చంద్రశేఖర రావు, ఆకుల ప్ర వీణ్, మొరపు తేజ,ఏనుగం దుల శ్రీ నివాస్, ఒజ్జెల శ్రీనివాస్,లక్ష్మణ్ మున్సిపల్ ముజీబ్ తదితరులు న్నారు...

# పంద్రాగస్టు రోజు మద్యం పట్టివేత

**● మద్యం అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/ మేడిపల్లి: బోడుప్పల్, ఆగస్టు16:** స్వాతంత్ర దినోత్సవం రోజు మద్యం దుకాణాలు బంద్ కావడడంతో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని సమాచారం మేరకు మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి బోడుప్పల్ ప్రాంతంలో గస్తీ నిర్వహించారు. వేరు వేరు ప్రాంతాలలో ఇద్దరు వ్యక్తులు ఒకరు టెలిఫోన్ కాలనీలో మురారి శెట్టి సంపత్ కుమార్, మరొకరు మహంకాళి బార్ ప్రాంతంలో లిక్కర్ అమ్ముతున్న బతిని అజయ్లును పట్టుకుని విచారించారు. పంద్రాగస్టు రోజు మద్యం షాపులు బంద్ ఉండడంతో అధిక ఆదాయం కోసం ముందు రోజు మద్యం షాప్ లలో మద్యం కొనుగోలుచేసి అమ్ముతున్నారని, వీరిపై కేసు నమోదు చేశారు. వారి నుండి 8.190 లీటర్ల మద్యం సీజ్ చేశామని మేడిపల్లి సీఐ గోవింద రెడ్డి తెలిపారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**● టిపిసిసి డెలిగేడ్ కల్వకుంట్ల సుజి త్ రావు**




**అక్షర వేదం/కోరుట్ల ఆగస్ట్ 16:** ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని, అత్యవసరం అయితే తప్ప ప్ర జలు బయటకు రాకూడదని ప్రమా దాలకు గురి కాకుండా అవసరమై న జాగ్రత్తలు తీసుకోవాలని టీపీసీ సీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సు జీత్ రావు కోరారు శనివారం ఆయ న విలేకరులతో మాట్లాడుతూ ప్రజ లకు పలు సూచనలు చేశారు. 2రో జులపాటు భారీ వర్షాలు కురువ నున్నట్లు వాతావరణ శాఖ అధికా రులు పేర్కొంటున్నారని, అందువ ల్ల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్ర మత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. భారీ వర్షాలు కురు స్తున్న సమయంలో ప్రజలు బయ టకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని,పట్టణంతో పాటు పలు మండలాలు, గ్రామాల ప్రజలు వర ద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వ ర్ట్, రహదారులపై నుండి దాటవద్ద ని, శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండవద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స్ఫర్స్ తాకవ ద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వే టకు ఎవరు వెళ్ళొద్దని సూచించా రు. అదే విధంగా రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్ర త్తలు పాటించాలని, వరద నీరు వె ళ్లే నాలాలు, మ్యాన్ హోల్స్ సమీ పంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉం డాలని కోరారు. విద్యుత్ స్తంభా లు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్ప నిసరిగా తీసుకోవాలని సూచిం చారు. వర్షాలు, వరదల వల్ల సహా యక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని, కా నీ అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరి కివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసు కోవాలని కోరారు. అత్యవసరమై తే, ఏదైనా సంఘటన జరిగితే స్థా నిక అధికారులకు సమాచారం అం దించి సహాయక చర్యలు పొందా లని కోరారు ప్రభుత్వం సంబంధిత కార్యాలయాలలో అధికారులను అప్రమత్తం చేసిందని ఏదైనా అత్య వసరం అయితే అధికారులకు స మాచారం అందించాలని సూచించారు.

# వానొచ్చే..వరదొచ్చే..!

**● వంతెన నిర్మాణానికి మోక్షం ఎప్పుడు...?**

**● మండల ప్రజలకు తప్పని తిప్పలు**





**అక్షర వేదం/రాయికల్ ఆగస్టు 16:**మండల వ్యాప్తంగ శుక్రవారం రాత్రి నుండి కురిసిన వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లాయి. మండలంలోని రాయికల్ - ఇటిక్యాల మధ్య వంతెన పై వరద నీరు తిప్పలు ప్రజలకు తప్పడం లేదు. ఎగువన కురిసిన వర్షాలకు వంతెన పై గంటల వ్యవధిలో వరద ఉధృతి పెరగడంతో సుమారు మూడు గంటల పాటు రాకపోకలు స్తంభించాయి. వర్షం కురుసిన ప్రతిసారి ఇదే సమస్య ఎదురవుతుందని స్థానికులు వాపోతున్నారు. వంతెన నిర్మాణం ఎత్తు పెంచుతూ నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. కొద్దిపాటి వర్షాలకు రాకపోకలు స్తంబిస్తే ఎలా..? ప్రజల అత్యవసర పరిస్థితుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# మంథని ప్రధాన చౌరస్తాన పశువుల సంతను తలపిస్తుంది

**● ఈ పశువుల సమస్య పట్ల ఇప్పటికే ఎన్నీ వార్త పత్రికల్లో కథనాలు వచ్చిన పట్టించుకోని మున్సిపాలిటీ యంత్రాంగం**

**● రానున్న రోజుల్లో ఇంకేదైనా పెద్ద ప్రమాదం జరిగినప్పుడు దానికి బాధ్యులు మున్సిపాలిటీ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుంది**

**● మంథని ప్రజలు కట్టే పన్నులు మున్సిపాలిటీ సిబ్బందికి కావాలి కానీ ఎన్నో రోజుల ఈ సమస్యల పట్ల మున్సిపల్ సిబ్బందికి పట్టింపు లేదు**




**అక్షర వేదం/మంథని,ఆగస్టు16:** మంథని పట్టణంలోని ప్రధాన కూడలి అంబేద్కర్ చౌరస్తాలో ఎప్పుడు రద్దీగా నిత్యం భారీ వాహనాలు,ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కానీ ఈ ప్రధాన చౌరస్తాను చూస్తుంటే మంథని మున్సిపాలిటీ యంత్రాంగం జవాబు దారు లేనితనం,నిర్వాహన చూస్తుంటే పశువుల సంతాను తలపి స్తుంది. అసలు ఈ ఆవుల మందులు ఎవరివి.? వీటికి యజమానులు ఎవరు.? వీటి పోషణ ఎవరు చూసుకుంటున్నారు.?అనేది మున్సిపల్ యంత్రంగానికి,మంథని ప్రజానీకానికి అంతుచిక్కని సమస్యగా మారింది.ఎన్నిసార్లు ఈ పశువుల సమస్యతో పలు పత్రికల్లో ఎన్ని కథనాలు వచ్చినా చీమ కుట్టినట్టు కూడా లేదు.ఈ మున్సిపల్ యంత్రాంగం, అధికారులు మాత్రం నిమ్మకు నీరేతనట్లు,ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అసలు ఈ ఆవుల మందలు ఎవరివి ఎప్పుడు చూడు దారి పొడవునా వందల సంఖ్యలో దారి పొడవునా నిలుస్తూ ఉంటాయి.ఈ సమస్యతో ఇప్పటికి పలు ప్రమాదాలు జరిగి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం చూపిన దాఖలాలు అయితే లేవు.ఈ పశువుల సమస్యలతో ఎప్పుడు వాహనదా రులకు,చిన్న చిరు,పండ్ల వ్యాపారస్తులకు ఎప్పుడు సమస్యలు తలెత్తుతున్న ఈ సమస్యకు ఎటువంటి పరిష్కారం మార్గం మంథని మున్సిపాలిటీ అధికారులు,సిబ్బంది చూపట్లేదు అనే భావన వినిపిస్తోంది. ఇప్పటికైనా అధికారుల్లో చలనం వచ్చి ఈ సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని ప్రజలు భావిస్తున్నారు...

# కాంగ్రెస్ కండువా కప్పుకున్న 500 మంది బిఆర్ఎస్ నాయకులు










**అక్షర వేదం/చెన్నూరు మంచిర్యాల్ జిల్లా ఆగస్టు 16:** మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు.బీఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 500 మంది మాజీ సర్పంచ్ లు, మాజీ కౌన్సిలర్ లు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరికలు.బీ ఆర్ ఎస్ నుండి వచ్చిన నాయకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన నాయకులు.చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే 100 కోట్ల రూపాయల నిధులతో పనులు చేశాము.మరో 400 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతుంది.ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం,రుణమాఫీ,రైతు భరోసా కల్పించాం.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచడం జరిగింది.మూతపడ్డ ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ పునరుద్ధరణ కోసం కృషి చేశా.ఇప్పుడు అందులో 500 మందికి ఉద్యోగాలు పొందారు.యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం.నేను నాయకుడిని కాదు మీలా నేను కూడా కార్యకర్తనే.ఇప్పుడు ఉన్న నా విజయానికి అహర్నిశలు కృషి చేసిన నా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాను.నాకు ముందు చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం.24 గంటలు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా.ఎప్పుడైనా ఏ సమస్య వచ్చిన నాకు ఫోన్ చేయోచ్చు.ఎమ్మెల్యే గా ఉన్న..మంత్రి అయ్యిన కూడా నాకు ప్రజలే నాకు ముఖ్యం.

# భారీ కురుస్తున్న వర్షాలు పొంగి పోర్లుతున్న వాగులు

**● రాకపోకలకి అంతరాయం**

**అక్షర వేదం/మహ ముత్తారం, ఆగస్టు 16:** మండలంలో గత రెండు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని నిమ్మగూడెం కేశవపూర్, పెగడపల్లి మాధ్య గల మాటు వాగు, భారీ నీటి ప్రవాహం ఉండడం వల్ల రెడ్డిపల్లి, కనుకనూరు, సింగారం, బోర్ల గూడెం, గ్రామాల ప్రజలు రాకపోకలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నిత్యం మండల కేంద్రానికి రావడానికి మాటు వాగు వలన ప్రయాణించాలంటే భయపడుతున్నారు. ఏ సమయంలో వర్షం కొట్టి వాగులు రోడ్డు దాటనివ్వకుండా ఉన్న పరిస్థితి ఇలాంటి పరిస్థితిలో ఏదైనా అత్యవసర హాస్పిటల్ లాంటి అవసరాలకు చాలా ఇబ్బందిగా ఇబ్బందిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని హై లెవెల్ వంతెనలు నిర్మించాలని మారుమూల గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

